సుందరీకరణ పనులు చేపట్టాలి

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్
- శ్యామ్‌ఘడ్ కోట, ధర్మసాగర్ చెరువు సందర్శన

నిర్మల్ అర్బన్, నవంబర్ 30: చారిత్రాత్మక ప్రదేశాల వద్ద సుందీకరణ పనులు చేపట్టాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం నిర్మల్‌లోని శ్యామ్ ఘడ్ కోట, ధర్మసాగర్ చెరువును కలెక్టర్ అధికారులతో కలిసి సందర్శించారు. శ్యామ్‌ఘడ్ కోట వద్ద చేపట్టనున్న పుట్‌పాత్, రోడ్డు వెడల్పు పనులు, విద్యుత్ దీపాల ఏర్పాటు పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురాతన కట్టడాల సంరక్షణ బాధ్యత అందరిపై ఉందని చారిత్రాత్మక ప్రదేశాలను ఆహ్లాదంగా తీర్చిదిద్ది పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని పలు చారిత్రాత్మక ప్రదేశాలను దశల వారీగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు.

నిర్మల్‌అర్బన్: శ్యాంగడ్ కోటను సందర్శిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసి ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు తావు లేకుండా చూడాలన్నారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలోని ధర్మసాగర్ చెరువు పరిశీలించారు. మినీ ట్యాంక్ బండ్‌ను సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. మురుగు నీరు చెరువులో కలువకుండా చర్యలు తీసుకుని వాహనాల పార్కింగ్ స్థలాన్ని గుర్తించాలన్నారు. నిరంతరం పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అశోక్ కుమార్, డీఈ హరిభువన్, అధికారులు పాల్గొన్నారు.

2 నుంచి కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే

ఎదులాపురం, నవంబర్ 30 : కుష్ఠు వ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే డిసెంబర్ 2వ తేదీ నుంచి ప్రారంభంకానుందని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ తెలిపారు. శనివారం ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రోగ్రాం ఆఫీసర్ (ఎయిడ్స్, లెప్రసి) డాక్టర్ గజానంద్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 15వ తేదీ వరకు సర్వే కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని 22 పీహెచ్‌సీ, 5 అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో సర్వే కొనసాగుతుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం 54 కేసులు యాక్టివ్ ఉన్నాయన్నారు. కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే త్వరగా నయం చేయవచ్చని తెలిపారు. సర్వే నిమిత్తం ఇండ్లకు వచ్చే బృందాలకు పూర్తి సమాచారం అందించాలని సూచించారు. కుష్ఠు రహిత జిల్లాను తయారు చేయడంలో సహకారం అందించాలని కోరారు. సమావేశంలో డీపీఎంవోలు సిడాం వామన్‌రావ్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎదులాపురం:మాట్లాడుతున్న ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

కుష్ఠు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

దస్తురాబాద్, నవంబర్ 30 : కుష్ఠు వ్యాధి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని హెచ్ఈవో శైలేందర్ కన్నయ్య అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శనివారం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 2 నుంచి 15వ తేదీ వరకు జాతీయ కుష్ఠు వ్యాధి నివారణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో 18 టీమ్స్ ద్వారా 36 మంది వాలంటీర్ల ఆధ్వర్యంలో ఈ సర్వేలో పాల్గొని, గృహ సందర్శన ద్వారా వ్యాధి గ్రహస్తులను గుర్తిస్తారు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

భైంసా, నవంబర్ 30: వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ రామకృష్ణ గౌడ్ అన్నారు. శనివారం భైంసాలోని గురుకృపా వొకేషనల్ జూనియర్ కళాశాలలో సేవా భారతి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల యువతీ, యువకులకు 4 నెలలు ఉచితంగా జనరల్ డ్యూటీ, అసిస్టెంట్, నర్సింగ్ అసిస్టెంట్ కోర్సు నందు శిక్షణ వసతి, 100 శాతం ఉపాధి కల్పించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాస్టరాఫ్ సోషల్ వర్కర్ కదం పాండురంగ్, ప్రిన్సిపాల్ సాయినాథ్ పాల్గొన్నారు.

పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం

సారంగాపూర్, నవంబర్ 30: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణపై ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి బలిక్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఎంఈవో మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద, నవంబర్ 29: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్న భోజన నిర్వాహణపై మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అశోక్‌వర్మ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు కంటి వైద్యం అందించడమే లక్ష్యం

బోథ్, నవంబర్ 30: పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్యం అందించడమే ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య కేంద్రాల లక్ష్యమని జిల్లా కోఆర్డినేటర్ ఎస్ వెంకటరమణ అన్నారు. శనివారం బోథ్‌లో ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ 19వ వార్షికోత్సవం న్విహించారు. కంటి పరీక్షలు చేయించుకున్న పలువురితో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో టెక్నీషియన్లు కృష్ణ, మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రమేశ్ రెడ్డి, రమణ గౌడ్, సందీప్, సంతోష్, భోజారెడ్డి, బాలు, తిరుమల్, మహేశ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు తప్పిన ప్రమాదం

ఖానాపూర్, నవంబర్ 30 : ఖానాపూర్ తహసీల్దార్ మామిడి శివరాజ్ విధులు నిర్వహించుకోని శుక్రవారం రాత్రి నిర్మల్ వైపు వెళ్తుండగా కనకపూర్ వద్ద తన వాహనం సెంటర్ డివైడర్‌ను ఢీ కొంది. దీంతో వాహనం నుజ్జునుజ్జు కాగా ఆయన స్వల్పగాయాలతో సురక్షితంగా బయటకు వచ్చినట్లు స్థానికులు తెలిపారు.

వన్య ప్రాణుల సంరక్షణకు కృషి చేయాలి

పెంబి, నవంబర్ 30 : అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎఫ్ఎస్‌వో సుందర్ అన్నారు. శనివారం పుల్గంపాంద్రి గ్రామంలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, అడవిలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్‌బీవోలు కిరణ్, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ వద్ద వాగ్వాదం

భైంసా, నవంబర్ 30 : భైంసాలోని ఓ పెట్రోల్ బంక్ వద్ద శనివారం సాయంత్రం వాగ్వాదం జరిగింది. మిర్జాపూర్‌కు చెందిన యేడ్కె సాయిలు బైక్‌లో రూ. 260 పెట్రోల్ పోయించుకోగా తక్కువగా వచ్చిందన్న అనుమానంతో ప్రశ్నించాడు. దీంతో వారి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు.

అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలను నివారించాలి

నిర్మల్ అర్బన్, నవంబర్ 30: నిర్మల్ జిల్లాలో శాఖల సమన్వయంతో అటవీ ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు కృషి చేయాలని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శర్వానన్ అన్నారు. శనివారం నిర్మల్‌లోని అటవీ శాఖ కార్యాలయంలో అటవీ సిబ్బందితో నిప్పు అటవీకి ముప్పు అనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నాగినిభాను, డీఎఫ్‌వోలు రామకృష్ణ, వేణుగోపాల్, శ్రీనివాస్, అవినాశ్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

తాంసి, నవంబర్ 30: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఎస్ఐ రాధిక అన్నారు. శనివారం బీఆర్ఎస్ నాయకులు తాంసి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐని కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, నాయకులు వినోద్ రెడ్డి, చందర్‌రెడ్డి, మహేందర్, రఘు, వెంకటరమణ, సాయినాథ్, రజినీకాంత్ రెడ్డి, భూమన్న, నర్సింగ్ పాల్గొన్నారు.

కేజీబీవీని సందర్శించిన డీఈఓ

సోన్, నవంబర్ 30 : నిర్మల్ మండలం అనంతపేట్ గ్రామంలోని కేజీబీవీని శనివారం జిల్లా విద్యాశాఖాధికారి రామారావు సందర్శించారు. పాఠశాల పరిసరాలు, వంట సరుకులు, భోజన నాణ్యతను పరిశీలించారు. వంట చేసే వారు హెడ్‌కాప్, ఆప్రాన్, గ్లౌజ్‌లు ధరించాలని, శుభ్రత, నాణ్యత పాటించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రత్యేక అధికారిణి, సీఆర్టీలకు సూచించారు. ఆయన వెంట సెక్టోరల్ అధికారిణి కరుణ, కేజీబీవీ ప్రత్యేకాధికారి, సీఆర్టీలు ఉన్నారు.

బంగారు భవిష్యత్‌ను నిర్మించుకుందాం

సోన్, నవంబర్ 30: మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దాం–బంగారు భవిష్యత్‌ను నిర్మించుకుందామని ముజ్గి గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, గ్రామస్తులు ప్రధాన వీధుల గుండా రాలీ తీశారు. సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇన్‌చార్జి చైర్మన్ డాక్టర్ సాపపండరి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సాహించడం కోసం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5 నుంచి సదరమ్ శిబిరాలు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 30 : ఈ నెల 5 నుంచి దివ్యాంగులకు సదరమ్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవలో స్లాట్ బుక్ చేసుకుని వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న దివ్యాంగులు తమ ఫోన్‌కు వచ్చిన మెసేజ్ ఆధారంగా ఆయా తేదీలలో నిర్మల్ ప్రభుత్వ దవాఖానలో జరిగే శిబిరాలకు రావాలని సూచించారు. ఈ నెల 4న, 10న ఆర్థోపెడిక్ దివ్యాంగులకు, 5న మానసిక దివ్యాంగులకు, 12న దృష్టిలోపం, 17న ఆర్థోపెడిక్ దివ్యాంగులకు, 20 న వినికిడి లోపం ఉన్న దివ్యాంగులు రావాలని కోరారు.

అట్టహాసంగా జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభం

నిర్మల్ అర్బన్, నవంబర్ 30 : నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన ట్రస్మా జిల్లా స్థాయి 6వ క్రీడాపోటీలను కూచాడి శ్రీహరి రావు ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాల విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షుడు అనంత రెడ్డి, ఎంఈవో నాగేశ్వర్ రావు, ట్రస్మా నాయకులు వెంకటేశ్వర్ రావు, గంగన్న, వినోద్, చంద్రా గౌడ్, శ్రీనివాస్, సాయన్న, రమేశ్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు

ఎదులాపురం, నవంబర్ 30 : విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఓక్లే ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ బెన్ని కౌర్ ఆహ్లువాలియా తెలిపారు. పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం క్షేత్ర పర్యటనలో భాగంగా పట్టణంలోని పలు వార్డులో తిరిగారు. నిరుపేదల జీవన విధానం, వారి స్థితిగతులపై అధ్యయనం చేసేందుకు విద్యార్థులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. సోషల్ సబ్జెక్టులోని రియాలిటిస్ ఆఫ్ పావర్టీ అనే పాఠ్యాంశం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పేదలకు బట్టలు, ఆహారం, పండ్లను అందజేశారు.

డిగ్రీ పరీక్షా కేంద్రం తనిఖీ

బేల, నవంబర్ 30 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షా కేంద్రాన్ని శనివారం తహసీల్దార్ రఘునాథ్ రావ్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని గదులోకి వెళ్లి పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని విద్యార్థులు ఎవరు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం మండల కేంద్రంలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. ఆయన వెంట ఆర్ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఖానాపూర్, నవంబర్ 30: ప్రజా సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్లు, వార్డు ప్రత్యేకాధికారులు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం సూచించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, ప్రత్యేక అధికారులతో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరంతోపాటు పలు అభివృద్ధి పనులకు పాలకవర్గ తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్లు, కమిషనర్ మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

నర్సాపూర్ (జీ). నవంబర్ 30 : మండల కేంద్రంతో పాటు మండలంలోని ఉర్దూ మీడియం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాక్‌పెల్లి, సాయినగర్ తండా, తిమ్మాపూర్, గొల్లమాడ ప్రాథమిక పాఠశాలలను శనివారం ఎంఈవో కిషన్ రావు తనిఖీ చేశారు. పాఠశాలల్లోని వంట గదులు పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

బోథ్, నవంబర్ 30 : పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్‌కు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గణేశ్, జిల్లా నాయకులు వెంకటేశ్,ఉపాధ్యక్షుడు సుధాకర్, ప్రధాన కార్యదర్శి రమేశ్, కార్యదర్శి నరేందర్, రజక సంఘం నాయకులు నరేశ్, డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు సుభాష్, శ్రీనివాస్, బజార్‌హత్నూర్ మండలాధ్యక్షుడు నరేశ్, రాకేశ్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి విద్యను అభ్యసించాలి

భైంసా, నవంబర్ 30: విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విజన్ ఆర్గనైజర్ కమ్యూనిటీ మొబిలైజర్ అనురాధ అన్నారు. శనివారం భైంసాలోని వశిష్ట కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

విద్యార్థుల ఆరోగ్యం బాధ్యత మనందరిది

దస్తురాబాద్, నవంబర్ 30 : విద్యార్థుల ఆరోగ్యం బాధ్యత మనందరిపై ఉందని మండల విద్యాధికారి గంగాధర్, డిప్యూటీ తహసీల్దార్ యాదవరావ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఫుడ్ సెఫ్టీ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పాఠశాలల హెచ్ఎంలు కోట వేణు, మహేశ్, ప్రగతి, నవిత, సౌందర్య, ఉపాధ్యాయులు, సీఆర్పీ తిరుపతి, ఐఆర్పీలు జగన్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్ల నిరసన

ఖానాపూర్, నవంబర్ 30 : పాలకవర్గ తీర్మానం మేరకు ఖానపూర్‌లో అబ్దుల్‌కలాం అజాద్ విగ్రహం ఏర్పాటుకు అనుమతించాలని శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేశారు. అంతకు ముందు జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని వాక్ అవుట్ చేశారు. స్వాతంత్ర్య సమరయోదుడు, భారతరత్న కలాం విగ్రహ ఏర్పాటులో మున్సిపల్ అధికారులు అడ్డుకోవడాన్ని వారు ఖండించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సంకీర్తన, ఆఫ్రీన బేగం, ఫౌజియా బేగం, ఖలీల్, నాయకులు పాల్గొన్నారు.

పత్తి పంట దగ్ధం

పెంబి, నవంబర్ 30 : కొరకంటితండా గ్రామానికి చెందిన జాదవ్ ఇందల్ పండించిన పత్తి పంటను తన నివాసంలో నిల్వ పెట్టుకున్నాడు. శనివారం ఉదయం విద్యుదాఘాతంతో మంటలు చేలరేగి నిల్వ చేసిన దాదాపు 7 క్వింటాళ్ల పత్తి మంటల్లో కాలిపోయింది. నష్టపోయిన పంటకు పరిహారం అందించాలాని ప్రభుత్వాన్ని కోరాడు.

ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కోరత

- విద్యావలంటీర్ల కోసం విరాళం సేకరణ

పెంబి, నవంబర్ 30 : పెంబి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి వరకు విద్య కోనసాగుతుంది. ఈ పాఠశాలలో 110 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కానీ ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో పేద విద్యర్థులకు సరైన విద్య అందడంలేదు. దీంతో ఎంఈవో రాంచందర్ పాఠశాలలో ముగ్గురు విద్యావలంటీర్లను నియమించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. స్పందించిన స్థానిక తహసీల్దార్ రూ. 2 వేలు, రిటైర్డ్ టీచర్ లక్ష్మీనారాయణ రూ. 2 వేలు, రిటైర్డ్ టీచర్ వెంకన్న రూ. 2 వేలు, ఎంఈవో రాంచందర్ రూ. 2 వేలు విరాళం అందజేశారు. మరింత దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేయాలని కోరారు.

కోలాంగూడ గ్రామాల సందర్శన

పెంబి/కడెం, నవంబర్ 30 : పెంబి మండలంలోని శేట్పల్లి కోలాంగూడ, గుమ్మెన కోలాంగూడ, కడెం మండం పెద్దూర్(కొలంగూడ) గ్రామాలను శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి సందర్శించారు. గ్రామాల్లోని రోడ్డు, తాగునీటి సౌకర్యాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలను పరిశీలించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గుమ్మెనం గ్లాపూర్ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, పులాజీ బాబా గుడెంలో కమ్యూనిటీ భవనం మంజూరు చేయించాలని ప్రజలు ఆమెను కోరారు. పెద్దూర్ (కొలంగూడ) గ్రామంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన కో–ఆపరేటివ్ సొసైటీ సహకారంతో త్వరలో ప్రారంభం కానున్న పట్టి చిట్టి తయారీ(చిక్కి) కేంద్రాన్ని పరిశీలించారు. పల్లి పట్టి తయారీ విధానంపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పీవీటీజీపీవో మనోహర్, జేడీఎం నాగభూషణ్, ఐటీడీఏ సూపర్‌వైజర్ గంగాధర్ ఉన్నారు.

పెండింగ్ పను పూర్తి చేయాలి

ఎదులాపురం, నవంబర్ 30 ః పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పథకంపై శనివారం కలెక్టర్ రాజర్షి షా తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని 2 బీహెచ్‌కే ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి రూ.3.40 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈఈ(పీఆర్) మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలను సమర్పించాలని, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ నుంచి ప్రతిపాదనలు అందిన వెంటనే, సంబంధిత ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీకి అడ్మిస్ట్రేటివ్ అనుమతి ఇస్తామన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీ అధ్యాపకుడికి డాక్టరేట్

బాసర, నవంబర్ 30 : బాసర ఆర్జీయూకేటీలో ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న జీవీఎస్‌కేఆర్ నాగాంజనేయులుకు డాక్టరేట్ దక్కింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కర్ణాటక డెవలప్‌మెంట్ ఆఫ్ స్మార్ట్ స్టాటజీస్ అండ్ డివైసెస్ ఫర్ టెక్నికల్ ఎనాలసిస్ ఇన్ వేరియస్ మార్కెట్ పారాడైమ్స్‌పై పరిశోధనకు గాను డాక్టరేట్ ప్రదానం చేశారు. ట్రిపుల్ఐటీ ఇన్‌చార్జీ వీసీ గోవర్ధన్ ఆయనను సన్మానించి అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

BUSINESS OFFER

★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

ప్రభుత్వ పాఠశాలలను మూసివేయిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ఎదులాపురం, నవంబర్ 30 : పుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్‌లో ప్రభుత్వ పాఠశాలల బంద్ చేపట్టారు. పాఠశాలలకు వెళ్లి వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గణేశ్ మాట్లాడుతూ వసతి గృహాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. పుడ్ పాయిజన్ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొట్నాక్ సక్కు, యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అల్తాఫ్, పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి దత్తు ,పీవైఎల్ జిల్లా నాయకులు మారుతి పాల్గొన్నారు.

బోథ్, నవంబర్ 30: రెసిడెన్షియల్, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏఐఎస్ఎఫ్ బోథ్ మండల శాఖ అధ్యక్షుడు మున్సిఫ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలు బంద్ పాటించారు. కార్యక్రమంలో నాయకులు ప్రేమ్, శ్రీకాంత్, సంతోష్, రాంప్రసాద్, ప్రకాశ్, వినేశ్ పాల్గొన్నారు.

అటవీ అధికారుల నిర్లక్ష్యమే యువతి మృతి

ఉట్నూర్, నవంబర్ 30: అటవీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పత్తి కూలి లక్ష్మి మృతికి కారణమైందని ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ సిడాం జంగుదేవ్ అన్నారు. శనివారం ఉట్నూర్‌లోని ఐటీడీఏ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వాలు కోట్లు వెచ్చించి జంతువులను కాపాడుతున్నారన్నారు. కాని ఆదివాసీల ప్రాణాలు లెక్క చేయడం లేదని వాపోయారు. మృతి చెందిన కుటుంబానికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని,